

# యేసు క్రీస్తు జీవితములో పరిశుద్ధాత్ముని యొక్క పరిచర్య

1. **పరిశుద్ధాత్ముడు ఆయనను కనెను**

   ❖ లూకా 1:35 దూత -పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశివు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును.

2. **ఆయన పరిశుద్ధాత్మ చేత అభిషేకించబడెను**

   ❖ మత్త 3:16 యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలోనుండి ఒడ్డుకు వచ్చెను; అప్పుడు ఆకాశము తెరవబడెను, దేవుని ఆత్మ పావురమువలె దిగి తన మీదికి వచ్చుట చూచెను.

   ❖ హెబ్రీ 1:9 నీవు నీతిని ప్రేమించితివిదుర్ణీతిని ద్వేషించితివిఅందుచేత దేవుడు నీ దేవుడు నీతోటివారికంటెనిన్ను ఎక్కువగా ఆనంద తైలముతో అభిషేకించెను.

3. **ఆయన పరిశుద్ధాత్మ శక్తి చేత బోధించెను**

   ❖ లూకా 4:18-19. ప్రభువు ఆత్మ నామీద ఉన్నదిబీదలకు సువార్త ప్రకటించుటకైఆయన నన్ను అభిషేకించెనుచెరలోనున్నవారికి విడుదలనుగుడ్డివారికి చూపును (కలుగునని) ప్రకటించుటకునునలిగినవారిని విడిపించుటకునుప్రభువు హితవత్సరము ప్రకటించుటకునుఆయన నన్ను పంపియున్నాడు అని వ్రాయబడిన చోటు[3] ఆయనకు దొరికెను.

4. **ఆయన పరిశుద్ధాత్మ చేత ముద్రించబడెను**

   ❖ యోహా 6:27 క్షయమైన ఆహారము కొరకు కష్టపడకుడి గాని నిత్యజీవము కలుగజేయు అక్షయమైన ఆహారము కొరకే కష్టపడుడి; మనుష్యకుమారుడు దాని మీకిచ్చును, ఇందుకై తండ్రియైన దేవుడు ఆయనకు ముద్రవేసియున్నాడని చెప్పెను.

5. **ఆయన పరిశుద్ధాత్మ చేత నడిపించబడెను**

   ❖ **మత్త 4:1** అప్పుడు యేసు అపవాదిచేత శోధింపబడుటకు ఆత్మవలన అరణ్యమునకు కొనిపోబడెను.

6. **ఆయన పరిశుద్ధాత్మ చేత అద్భుతములను చేసెను**

- ❖ మత్త 12:28 దేవుని ఆత్మవలన నేను దయ్యములను వెళ్లగొట్టుచున్న పక్షమున నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చియున్నది.
- ❖ అపో 10:38 అదేదనగా, దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననునదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు, అపవాదిచేత పీడింపబడినవారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను.

**7. ఆయన పరిశుద్ధాత్మ చేత నింపబడెను**

- ❖ యోహా 3:33-34. ఆయన సాక్ష్యము అంగీకరించినవాడు దేవుడు సత్యవంతుడను మాటకు ముద్రవేసియున్నాడు. ఏలయనగా దేవుడు తాను పంపినవానికి కొలతలేకుండ ఆత్మననుగ్రహించును గనుక ఆయన దేవుని మాటలేపలుకును.
- ❖ **లూకా 4:1** యేసు పరిశుద్ధాత్మపూర్ణుడై యొర్దానునదినుండి తిరిగివచ్చి, ఆత్మచేత అరణ్యమునకు కొనిపోబడి

**8. ఆయన పరిశుద్ధాత్మలో దుఖించెను**

- ❖ యోహా 11:33 ఆమె యేడ్చుటయు, ఆమెతో కూడ వచ్చిన యూదులు ఏడ్చుటయు యేసు చూచి కలవరపడి ఆత్మలో మూలుగుచు - అతని నెక్కడనుంచితిరని అడుగగా,

**9. ఆయన పరిశుద్ధాత్మలో ఆనందించెను**

- ❖ లూకా 10:21 ఆ గడియలోనే యేసు పరిశుద్ధాత్మయందు బహుగా ఆనందించి - తండ్రీ ఆకాశమునకును భూమికిని ప్రభువా, నీవు జ్ఞానులకును వివేకులకును ఈ సంగతులను మరుగుచేసి పసిబాలురకు బయలుపరచినావని నిన్ను స్తుతించుచున్నాను; అవును తండ్రీ, ఆలాగు నీ దృష్టికి అనుకూలమాయెను.

**10. ఆయన పరిశుద్ధాత్మ చేత తన్ను తాను అర్పించుకొనెను**

- హెబ్రీ 9:14 నిత్యుడగు ఆత్మద్వారా తన్నుతాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తుయొక్క రక్తము, నిర్జీవక్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు మీమనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును.

**11. ఆయన పరిశుద్ధాత్మ చేత మృతులలో నుండి లేపబడెను**

- **రోమా 1:4** యేసు క్రీస్తు, శరీరమును బట్టి దావీదు సంతానముగాను, మృతులలోనుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి ప్రభావముచేత దేవుని కుమారుడుగాను నిరూపింపబడిన వాడాయెను.
- 1పేతు 3:18 ఏలయనగా మనలను దేవునియొద్దకు తెచ్చుటకు, అనీతిమంతులకొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీరవిషయములో చంపబడియు, ఆత్మవిషయములో బ్రదికింపబడి, పాపముల విషయములో ఒక్కసారే శ్రమపడెను.

**12. ఆయన పరిశుద్ధాత్మ ద్వారా తన అపోస్తలులకు ఆజ్ఞాపించెను**

- **అపో 1:**1-2. ఓ థెయొఫిలా, యేసు తాను ఏర్పరచుకొనిన అపొస్తలులకు పరిశుద్ధాత్మద్వారా ఆజ్ఞాపించిన తరువాత ఆయన పరమునకు చేర్చుకొనబడిన దినమువరకు ఆయన చేయుటకును బోధించుటకును ఆరంభించిన వాటినన్నిటినిగూర్చి నా మొదటి గ్రంథమును రచించితిని.